# Pulwama attack anniversary

# Dravidian University pay tribute to CRPF martyrs

తేది: 14. 02. 2020

ద్రావిడ విశ్వవిద్యాలయంలో గత సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన పుల్వామాలో భారతదేశ జవాన్లపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా, ఉగ్రదాడిలో మృతి చెందిన 43 మంది వీరజవాన్లకు వర్శిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం వర్శిటీ ఎన్‌టీఆర్ విగ్రహం ఎదుట పుల్వామాలో అమరవీరులైన 43 మంది వీరజవాన్ల ఫోటోలకు వర్శిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డా. ఎన్. మాధవనాయుడు, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్రీనివాసకుమార్‌లు పూలమాలలు వేసి వారి ఆత్మశాంతికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకెళ్తున్న వాహనాల కాన్వాయమ్ మీద ఆత్మాహుతి బాంబు జరగడంతో దాదాపు 43 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్పీఎఫ్) సైనికులు మృతి చెందడం భారతదేశ ప్రజలందర్నీ కలచివేసిందన్నారు. దేశం కోసం, దేశ ప్రజల కోసం తల్లిదండ్రులు, బిడ్డలను వదిలి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సేవలందిస్తున్న భారత జవాన్లుపై ఇలాంటి దాడులు జరగడం శోచనీయమన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్కరూ వీరజవాన్లకు నివాళులర్పించడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఉగ్రదాడి జరిగి సంవత్సరం కావస్తున్నా ఇంకా ఆ సంఘటనను ప్రతి ఒక్క భారతీయుడు మరువలేకపోతున్నాడని అన్నారు . జవాన్లు దేశ బార్డర్‌లో కంటిమీద కునుకు లేకుండా విధులు నిర్వహిస్తుండటంతోనే మనమందరం ఇక్కడ ప్రశాంతంగా ఉన్నామన్నారు. అనంతరం జాతీయ గీతాలపాలన చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు నల్లదుస్తులను ధరించి వారి నిరసనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎస్. చిన్నరెడ్డెయ్య, పీఠాధిపతులు, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




















DRAVIDIAN UNIVERSITY



